క్లుప్తంగా

షాదీఖానా అభివృద్ధికి కృషి



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : షాదీఖానా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా భవనాన్ని శనివారం సందర్శించారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, షాదీఖానా చైర్మన్ ఎండీ.కరీం, సభ్యులు ఖమ్రూద్దీన్, జహీర్, షారూఖ్, అబ్బాసియా బేగం, నాయకులు పబ్బు రాజు, పిల్లలమర్రి శ్రీనివాస్, సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్, ఎండీ హన్నుభాయ్, ఎండీ.ఎజాస్‌పాష, తడక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

రాజాపేట : ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధా హామీ పథకంలో భాగంగా 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన పనులపై ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగొద్దన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, ఏపీడీ ఉపేందర్ రెడ్డి, అబుడ్స్‌మెన్ ఎస్టీఎం దత్తు, ఎస్ఆర్‌పీ రమేష్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో వంశ రాజుల సంక్షేమ సంఘం మండల కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశరాజుల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండారు బస్వయ్య, గౌరవ అధ్యక్షునిగా ఒంటిద్దు బాలనర్సింహ, ఉపాధ్యక్షుడిగా ఒంటెద్దు శివకృష్ణ, ఒంటిద్దు రాజు, ప్రధాన కార్యదర్శిగా ఒంటెద్దు రాజగోపాల్, సహాయ కార్యదర్శిగా బండారు బాబు, గౌరవ సభ్యులుగా ఒంటిద్దు అంజయ్య, ఒంటిద్దు సత్తయ్య, ప్రధాన సలహాదారులుగా చిందం వెంకటేశ్, చిటుకుల జంగయ్య ఎన్నికయ్యారు.

మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని సమితి డిమాండ్ చేస్తూ కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన ఆధ్వర్యంలో డిసెంబర్ 4, 5, 6వ తేదీల్లో నిర్వహించనున్న మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ చీర శ్రీశైలం, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరుశరాము, సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ, కమిటి సభ్యులు రాగల్ల నరేష్, శ్రీను పాల్గొన్నారు.

విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలి

భువనగిరిటౌన్ : నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదు అందితే ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, శ్రీకాంత్ మహారాజ్, శివ మహారాజ్, నర్సింగ్ మహారాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి



మాట్లాడుతున్న వాకిటి మల్లారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి మల్లారెడ్డి అన్నారు. శనివారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కమీషన్ డబ్బులను పాలక వర్గం తీర్మాణాలు లేకుండానే పీఏసీఎస్ చైర్మన్ సొంతానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. గతంలో రూ. 51 లక్షల అక్రమాలు జరిగాయని అధికారులు నిర్ధారణ చేసిన ఇంత వరకు రికవరీ చేయలేదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ డైరెక్టర్లు రాంరెడ్డి, బొబ్బల బాలకృష్ణారెడ్డి, పాటి బుచ్చిరెడ్డి ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..

- రామన్నపేటలో కంకరతేలి గుంతలమయంగా మారిన రోడ్లు
- మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం
- నరకయాతన పడుతున్న వాహనదారులు



రైసుమిల్లు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలు



కంకరతేలి అధ్వానంగా ఉన్న బాలికల పాఠశాలకు వెళ్లే రోడ్డు ఏర్పడిన గుంత

రామన్నపేట : మండల కేంద్రంలోని రోడ్లు అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా కంకర తేలి, గుంతలమయంగా మారిన రోడ్లే కనిపిస్తున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరి నిలిచి గుంతలు కుంటలను తలపిస్తున్నాయి. ఇక గ్రామాలు, తండాలకే వెళ్లే రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కిలోమీటర్ల మేర రోడ్లు కంకరతేలి గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు..

మండల కేంద్రం నుంచి పలు గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. అరకిలోమీటరు దూరంలోనే పదుల సంఖ్యలో గుంతలు ఏర్పడడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రామన్నపేట మండలకేంద్రం నుంచి అమ్మనబోలు వరకు, సుభాష్ సెంటర్ నుంచి నీర్నెముల, శోభనాద్రి పురం మీదుగా లక్ష్మాపురం వరకు, గాంధీ చౌక్ నుంచి రైసుమిల్లు వరకు ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమై మరమ్మతులు చేపట్టకపోవడంతో రహదారి పొడవునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళలో రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేసి గుంతలను పూడ్చాలని వామ పక్షాలకు చెందిన నాయకులు పలుమార్లు ఆందోళనలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రామన్నపేట-అమ్మనబోలు రూట్లో ఆటో నడుపుతాను. మండలకేంద్రంలో రైసు మిల్లు చౌరస్తా నుంచి గ్రామ పంచాయతీ వరకు రోడ్డు అధ్వానంగా మారింది. అడుగడుగున గుంతలు ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నాం. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు రిపేరుకు వస్తున్నాయి. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరతున్నాం.

– మారగోని హరీష్ ఆటోడ్రైవర్, మునిపంపుల

మూసీపై బీజేపీ కొత్త డ్రామాలు ఆడుతోంది

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: మూసీ సుందరీకరణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంటే బీజేపీ మూసీపై కొత్త డ్రామాలు ఆడుతోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. మూసీ బాధితులతో కలిసి ఒక రోజు రాత్రి బస చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. మూసీ మురికిలో అనేక దశాబ్ధాలుగా నిరుపేదలు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమ తెరలు, ఫ్యాన్లు, మాస్కులు లేకుండా మూసీ సమీపంలోని ఆరు బయట బీజేపీ నాయకులు నిద్ర పోవాలిని చాలెంజ్ విసిరారు. రాజకీయాల కోసమే బీజేపీ మూసీపై రాద్ధాంతం చేస్తుందన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

భువనగిరి : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ , గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సునావత్ అరుణ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి రూ. 20వేలస్కాలర్ షిప్ చెల్లించాలన్నారు. విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైంద న్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ, గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



భువనగిరి టౌన్ : సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ రామాంజులరెడ్డి



ఆత్మకూరు(ఎం) : సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాములు నాయక్

భువనగిరిటౌన్ : పట్టణం కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతోంది. శనివారం పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే తీరును మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి పరిశీలించారు. ఎన్యుమరేటర్లను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఇప్పటి వరకు పట్టణంలో 50శాతం సర్వే పూర్తయిందని తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల, రహీంఖాన్‌పేట, సర్వేపల్లి, రాయిపల్లి, పల్లెర్ల, ఆత్మకూరు (ఎం). లింగరాజుపల్లి, సింగారంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను శనివారం ఎంపీడీఓ రాములు నాయక్ పరిశీలించారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సూపరింటెండెంట్ లోకేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

గుండాల : సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూపర్‌వైజర్ శ్రీనివాసులు కోరారు. శనివారం మండలంలోని అనంతారం గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి, అనంతారం గ్రామాల్లో సర్వేను తనిఖీ చేశారు. ఆయన వెంట సర్వే టీమ్ శ్రీనివాస్, రాము, జమున తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

మోత్కూరు : మృతి చెందిన కల్లు గీత కార్మికుడి కుటుంబానికి రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండల గీత పనివారల సంఘం రెండవ మహా సభను శనివారం స్థానిక కేఆర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచాలన్నారు. అనంతరం గీత పనివారల సంఘం, మండల, పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాసులు, కార్యదర్శిగా ఎడ్ల నరేష్, పట్టణ అధ్యక్షుడిగా బీసు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శిగా బోయిని వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసు సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, మొరిగాల రాజయ్య, మల్లెబోయిన అంజయ్య, బుచ్చయ్య, చాపల మల్లయ్య, అన్నెపు కిష్టయ్య, లింగాల శ్రీను, ఆరె సోమయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై రాజీలేని పోరాటం



బొమ్మలరామారం : కరపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారంపై సీపీఎం రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో శనివారం నిర్వహించిన ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 5వ తేదీ వరకు ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ప్యారారం వెంకటేష్, మధు, మంద రాజు, శ్రీపతి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఎం ధ్యేయం

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహాచారి, బల్గూరి అంజయ్య, జంపాల అండాలు, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, వేముల సైదులు, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్, తొల్పునూరి శ్రీనివాస్, అవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : చౌటుప్పల్ మండల కేంద్రంలో డిసెంబర్ 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో పట్టణ కమిటీ విస్తతస్థాయి సమావేశం ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి మాయ కష్ణ, కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, బర్ల వెంకటేష్, కల్లూరి నాగమణి, చింతల శివ పర్వతం బాలకష్ణ, రా హుల్, సుందరయ్య, అంజయ్య, సలీం, రవి, భా గ్య, వెంకటేష్, లింగం, లలిత, నవనీత పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు నిర్మించనున్న బిటీరోడ్డు నిర్మా పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో దివీస్ పరిశ్రమ సహకారంతో నిర్మించ తలపెట్టిన మహిళా సంఘం భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, సత్యనారాయణ, చిట్టిది జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, బాతరాజు బాల్ నర్సింహ, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, సామ రాం రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, గరిసె రవి, పలుసం సతీష్, ఉప్పల్ రెడ్డి పాల్గొన్నారు.

కుంభం రమణారెడ్డి విగ్రహం ఆవిష్కరణ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుంభం రమణారెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలో ఏర్పాటు ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల మేలు కోసం రమణారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బీమా నాయక్, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, చిట్టెది జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, గరిసె రవి, బత్తిని లింగయ్య, సహదేవ పలువురు నాయకలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు



సంస్థాన్ నారాయణపురం : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



చౌటుప్పల్ : బోనాల మహోత్సవంలో పోతురాజుల విన్యాసాలు



చౌటుప్పల్ : కళాకారుల నృత్యాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి బోనాల మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుతో శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. బోనాల ఊరేగింపులో పోతరాజులు, శి వసత్తుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సందగళ్ల విజయసతీష్, కొయ్యడ సైదులు, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య, అధ్యక్షుడు చింతకింది అంజయ్య, ఉపాధ్యక్షుడు చెవగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశం, బత్తుల శ్రీశైలం, రాజు, ఎంఎస్‌గౌడ్, ఊడుగు మల్లేష్, మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్‌కుమార్, తొర్పునూరి బాబు, బొంగు రమేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి బోనాల పండుగను శనివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకుని ప్రధాన వీధుల గుండా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంత రం కంఠమహేశ్వర ఆలయం లో బోనాలను సమర్పించారు. వేడుకలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.



చౌటుప్పల్ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆరెగూడెం, కాట్రేవు, గుండ్లబావి గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

అడ్డగూడూరు : మండలంలోని ఇండస్ట్రీయల్ ఫీడర్, ధర్మారం 11కేవీ ఫీడర్ విద్యుత్‌లైన్‌లో మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి ఉమా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేత



సైకిళ్లు బహూకరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న హాజీపూర్ విద్యార్థినులకు శనివారం రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సైకిళ్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రట రీలు బాలకోటిరెడ్డి, వెంకట్, ఉపాధ్యాయులు మ హేష్, సుహాసిని,విజయ భారతి, జగన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జలందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య, యాదయ్య, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత



భక్తులకు ప్రవచనాలు బోధిస్తున్న ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మారం శ్రీనివాస్

రామన్నపేట : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు డాక్టర్ మారం శ్రీనివాస్ అన్నారు. మనగుడి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని సిరిపురం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో కార్తీకమాస విశిష్టతపై ప్రవచనాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, అప్పం రాములు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా తీగుళ్ల చంద్రయ్య

చౌటుప్పల్ రూరల్: కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా చిన్నకొండూర్‌కు చెందిన తీగుళ్ల చంద్రయ్య ను నియమిస్తూ శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియామాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గేట్లు, తూములు ఏర్పాటు చేయాలని వినతి

వలిగొండ : మండలంలోని గోకారంలోని ధర్మారెడ్డి పల్లె కాల్వకు, రామసముద్రం చెరువుకు తూములు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, తుర్కపెల్లి సురేందర్, సురేష్, చెర్క వెంకటేష్, రామస్వామి, జంగయ్య పాల్గొన్నారు.

ఎర్కల మల్లయ్యకు నివాళి

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు ఎర్కల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని సీపీఐ జిలా కార్యదర్శి గోద శ్రీరాములు పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, జక్క దయాకర్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు : మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన గూలాపురం అనూషకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును శనివారం సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు భిక్షం రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

భువనగిరిటౌన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ బండారు జయశ్రీ, మాటూరి బాలేశ్వర్, జ్ఞానేశ్వర్, కావ్య, శ్రీనివాస్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

వలిగొండ : మండ లకేంద్రంలో ఈ నెల 19 న నిర్వహించనున్న గొర్రెల,మేకల పెంపకందారుల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ అన్నారు. మండలకేంద్రంలో శనివారం సదస్సు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మద్దెపురం రాజు, శ్రీశైలం, చేగూరి నర్సింహ, దయ్యాల శ్రీశైలం, రాములు, దయ్యాలా రాములు, మెరుగు వెంకటేశం పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మండల పూజా మహోత్సవం



భువనగిరి : గణపతి హోమం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మండల పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండీ ఉపాసకులు శివ కిరణ్ శర్మ, ఆలయ నిత్య అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణ పతి హోమం, ధ్వజారోహణం, గోపూజ, మహా సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం,కోశాధికారి మిసిరిలాల్ ఘతాని, అర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేశం, చింత రవి, రాజశేఖర్, సభ్యులు సోమన్న, చంద్రశేఖర్, ఉమేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో నిత్యాన్నదానం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సత్యదేవ సహిత శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, ప్రతినిధులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తూర్పాటి శంకర్, వెంకట్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, చింతల సాయిలు, బోరెం వెంకట్‌రెడ్డి, వెంకటేశం, సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్ : ప్రజలు వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రంబల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖా బాబూరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్, మట్ట శంకర్ బాబు, పాక వెంకటేష్ యాదవ్, కొండల్ రెడ్డి, మోహన్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

రామన్నపేట : రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ లాల్‌బహదూర్ అన్నారు. మండలంలోని దుబ్బాక గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జగత్‌పల్లి, అలీనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సివిల్ సప్లయ్ అధికారిణి వనజాత, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి పరిశీలించారు. ధాన్యం తేమశాతం, నాణ్యతను తనిఖీ చేశారు. కా ర్యక్రమంలో సివిల్‌సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ బా లమణి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : జగత్‌పల్లిలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న అధికారులు